ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 8 | మే | 2025 | పేజీలు: 6



# పైన బంగారం... లోన బండారం!



ఎల్లారెడ్డి మే -7 (ప్రజా జ్యోతి ) అన్ని పండ్లలో ఆరోగ్యం లభించదు. అన్ని పండ్లు మించివి కావు. అని కొన్ని పనులు చెడ్డవి కావు... మనకు మామిడిపండు సమ్మర్లో తప్ప ఏ సీజన్లోనూ దొరకవు. అందుకే ఈ సీజన్లో మామిడి పండ్లు కనబడగానే కొనేసి తింటూ ఉంటాము. ఎంతో రుచిగా ఉండే ఈ పండ్లు ఇష్టంగా తింటారు. మార్కెట్లో దొరికిన అన్ని పండ్లు మన ఆరోగ్యానికి మంచిది కాకపోవచ్చు. ఎందుకంటే ఈ మామిడి పండ్లను కల్తీ చేసేవారు ఉన్నారని గమనించాల్సిన అవసరం ఉన్నది. పచ్చి కాయలు పండ్లు కావాలని ఉద్దేశంతో కొంతమంది కెమికల్స్ తో పండిస్తున్నారు. బాగా చెట్లపై పండాల్సిన మామిడిపండ్లు రసాయనలతో తొందరగా పక్వానికి వస్తున్నాయి. తద్వారా ఎన్నో ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంది. ఎక్కువకాలం నిల్వ ఉంచేందుకు ఆరోగ్యానికి హాని చేసే రసాయనలను చల్లుతూ వాటిని మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఈ పండును తినడం వల్ల అనారోగ్యాలను కొనితెచ్చుకున్నట్లు అవుతుంది. ఇంత జరుగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారులలో కొంచమైనా చలనం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది తినాలన్నా భయం వేసే పరిస్థితులు వచ్చాయి. ఇక పకృతి సిద్ధమైన పండ్లను తినాలన్న ఇప్పుడు ఒక

..మిగతా 2లో

రాళ్ళ వానకి నష్టపోయిన పంటకి

# నష్ట పరిహారం చెల్లించాలి

**అధికారులు పంట నష్టం పై నివేదిక ఇవ్వాలి**
**కళ్ళములో తడిసిన సంచులను రైస్ మిల్లర్లు దించుకోవాలి.**
**త్వరగా కాంట పూర్తి చేయాలి.**
**తూకం వేసిన వడ్లు సాధ్యమైనంత తొందర రైస్ మిల్లులకు తరలించాలి.**
**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

కామారెడ్డి ప్రజాజ్యోతి రూరల్ మే 7. మంగళవారం రాత్రి అకాల వడగళ్ల వాన కారణంగా నష్టపోయిన పంటను, కళ్ళల్లో తడిసిన వడ్లను పరిశీలించడానికి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి బుధవారం అడ్లూర్, చిన్న మల్లారెడ్డి, తలమడ్ల గ్రామాల్లో వడ్ల కళ్ళల వద్దకి వెళ్లి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ. మంగళవారం రాత్రి కురిసిన వడగళ్ల వాన వల్ల ఇంకా కోత కానీ వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయాయని, నష్టపోయిన పంటకి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలనీ డిమాండ్ చేశారు. అధికారులు పంట నష్టం పై నివేదిక ఇవ్వాలనీ కోరారు. కల్లములో తడిసిన సంచులను రైస్ మిల్లర్లు దించుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. అధికారులు సాధ్యమైనంత త్వరగా కాంట పూర్తి చేయాలనీ అన్నారు. తూకం వేసిన వడ్లు సాధ్యమైనంత తొందర రైస్ మిల్లులకు తరలించాలనీ అన్నారు.రాళ్ళ వానకి నష్టపోయిన పంటకి నష్ట పరిహారం చెల్లించాలి అధికారులు పంట నష్టం పై నివేదిక ఇవ్వాలి కళ్ళములో తడిసిన సంచులను రైస్ మిల్లర్లు దించుకోవాలి త్వరగా కాంట పూర్తి చేయాలి తూకం వేసిన వడ్లు సాధ్యమైనంత తొందర రైస్ మిల్లులకు తరలించాలి



## ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సన్మానించిన కలెక్టర్

మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 7. పదవ తరగతి ఫలితాలలో ఘన విజయం సాధించి జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాల నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాచారెడ్డి విద్యార్థినీ సబా తబస్సుమ్ అత్యధికం అత్యధిక మార్కులు 581 సాధించినందుకు గాను ఆమె శ్రమను మెచ్చి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ ప్రత్యేకంగా సన్మానించారు. ఇట్టి ఘనత సాధించినందుకు విద్యార్థినికి అభినందనలు తెలపడం జరిగింది అలాగే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ రమణ గ్రామ పెద్దలు మహమ్మద్ అస్లాం మరియు విద్యార్థి తల్లి పాల్గొన్నారు.

# హెల్త్ సబ్ సెంటర్ తనిఖీ

**డాక్టర్ సురేష్**



రామారెడ్డి ప్రజా జ్యోతి (మే 07)రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప్పల్వాయి ఆరోగ్య ఉపకేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ సురేష్ అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష కార్యక్రమం జరిగింది. గర్భిణీ నమోదు శాతం 100% ఉండాలి అని వైద్య అధికారి తెలపడం జరిగింది. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్థులకి స్క్రీనింగ్ చేయాలి అని సూచించారు. పిల్లలకి సకాలంలో టీకాలు వేసి 100% టీకాల నమోదు అయ్యేట్లు చూడాలి. అదేవిధంగా గ్రామస్తాయి లో ఉన్న క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సర్వే తొందరగా పూర్తి చేయాలి అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ రమ్యశ్రీ , సి హెచ్ ఓ,హెల్త్ ఎడ్యుకేటర్ భీమ్ , దోమకొండ డివిజన్, హెల్త్ సూపెర్వైసర్ జానకి, ఏఎన్ఎం లు చంద్రకళ, ఆశ, సవిత, తదితరులు పాల్గొన్నారు.



## పైన బంగారం... లోన బండారం!

**మొదటి పేజీ తరువాయి...**

క్షణంలో ఆలోచించాల్సి వస్తుంది. ఇవేమీ తెలియక చూడగానే నోరూరించే పండ్లను తిని అమాయకులు ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ప్రస్తుతం మామిడిపండ్ల సీజన్ ప్రారంభమైంది దాదాపు నాలుగు నెలలపాటు ఎక్కడపడితే అక్కడ వాటిని విక్రయిస్తుంటారు. అయితే వీటిపై వ్యాపారులకు ఎక్కువ లాభం వచ్చే అవకాశం ఉండడంతో అధిక కాలం నాణ్యతగా ఉండేందుకు పకృతి సిద్ధమైన మామిడి పండ్లపై తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యే రచనలను వ్యాపారులు చల్లుతున్నారు. దాదాపు ఎక్కువగా మామిడికాయలు తొందరగా పండించడానికి ప్రధానంగా ప్రాణాంతకరమైన కాల్షియం కార్బైడ్ పొడి ఇథలీన్లను మామిడిపండ్లపై చల్లుతూ ఉంటారు. ఇది మార్కెట్లో చాలా చీప్ గా దొరుకుతుంది. ఎక్కువగా దీనిని వాడుతూ ఉంటారు ఇలా చల్లడం ద్వారా ఎన్ని రోజులైనా సరే మామిడి పండ్లు ఎంతో తాజాగా ఉన్నట్లు కనిపిస్తుంటాయి. తనిఖీలు ఎక్కడ లేక ప్రాణాలపై చెలగాటమాడుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకుని నాధుడే లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రసాయనలో వాడకం వల్ల నరాలపై ప్రభావం చూపుతుంది దీనివల్ల తలనొప్పి, డమేరియా, అలసట, అధికంగా నిద్రపోవడం జ్ఞాపకశక్తి కోల్పోవడం నరాల సమస్యలు వంటివి వస్తాయి. అలాంటి పండ్లు నోట్లో పెట్టుకోగా నోరు మండినట్లు కనిపిస్తుంది. కొందరికి అయితే కడుపులో నొప్పి వాంతులు విరోచనాలకు కూడా అవుతూ ఉంటాయి. అంతేకాకుండా క్యాన్సర్కు కూడా వస్తుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. వ్యాపారులపై ఫుడ్ శెట్టి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# సిసి రోడ్లు వేశారు నాణ్యత మరిచారు?






### సిసి రోడ్డు వేసి నెల కూడా కాలేదు
### మరమ్మత్తులకు దారి తీసేనా..?
### పర్యవేక్షణ లేని అధికార యంత్రం
### నిబంధనలు పాటించని కాంట్రాక్టర్లు...?
### కొరవడిన ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షణ.?
### ఏకాంగ మండల మండల లో
### పర్యవేక్షణ లేని పాలకవర్గం..?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ప్రజా జ్యోతి (మే 07)** రామారెడ్డి మండల కేంద్రంలో ఆ గల్లీలో సిసి రోడ్డు వేశావు. నాణ్యత మరిచారు. అధికారులు ఏం చేస్తున్నారు. అని కాలాని వాసులు వాపోతున్నారు. గ్రామంలో ఉండే గ్రామపంచాయతీ సెక్రెటరీ, స్పెషల్ పాలన అధికారి అటువైపు కన్నెత్తి కూడా చూడని వైనం. ఎందుకో మరి? ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా సిసి రోడ్ల మరమ్మతులను చేపట్టారు. సిసి రోడ్లు వేసి కూడా నెల 15 రోజుల పై మాటే, అయితే సిసి రోడ్లు వేశారు నాణ్యత మార్చారు. ఎందుకు ఇంత నిర్లక్ష్యం, ఇందుకు గల కారణాలను అధికారులు ఏం చేస్తున్నట్లు, పర్యవేక్షణ కరువైందా..? లేక చేసేదేమీ లేక అధికార ప్రతినిధుల ఒత్తిడికి లోనైతున్నారా.? రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారి ప్రత్యేక ప్రాధాన్యతగా గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అయితే వేగవంతంగా పనులు చేపట్టే క్రమంలో నిబంధనలు పాటించక, నాణ్యతాలేమి పనులు చేపట్టడం పై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో పలుగ్రామాలలో ఒకేసారి సిమెంట్ రొడ్ల నిర్మాణం చేపడుతుండగా, కొన్ని గ్రామాలలో నాణ్యతాలోపం ఉందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు నిర్మాణంలో కాంట్రాక్టర్లు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై ఆవేదన చెందుతున్నారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనుల్లో ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇసుకను, అదేవిధంగా డస్ట్ ఎంత వాడాలో అంతమేరకు మాత్రమే వాడాలి. తదుపరి నాణ్యమైన సిమెంటును నిర్ధేశిత పాళ్లలో వేయకుండా, తక్కువ సిమెంట్, మోతాదుతో మించి ఇసుక, డస్ట్ వేసి పనులు చేయడం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు రోడ్డు పనుల నాణ్యతాలేమి పై అధికారులు పర్యవేక్షణ లేదని అదేవిధంగా వేసిన సిమెంట్ రోడ్డుపై కట్టలు కట్టి నీళ్లు ఆపలేక అరి గడ్డితో తడపడం ఈ యొక్క వేసవి గంటలకు గడ్డి ఎండిపోవడం రోడ్డు పగిలిపోవడం జరిగిన అంతేగాక నాణ్యతంగా రోడ్లు వేయకపోగా ఇరువైపులా మొరం పోయకపోవడం మరో విడ్డూరం. మరోసారి నాణ్యత పరిమాణాలను నిర్వహించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. ఇంత జరిగినా ఇంజనీరింగ్ అసిస్టెంట్ పనిలో భాగంగా పర్యవేక్షణ పై చిత్తశుద్ధి ఉండాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ప్రారంభంలో వచ్చి తగు సూచనలిచ్చి వేరే చోట పనికి వెళ్ళేసరికి, సంబంధిత కాంట్రాక్టర్ నిబంధలన్నీ గాలికొదిలేసి పనులు చేపట్టారానీ ఆరోపిస్తున్నారు. దీనిపై మండల అసిస్టెంట్ ఇంజనీరు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారా? మండలంలో పలు గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు ఇదే విధంగా కండ్లకు కట్టినట్టు కనపడుతున్నాయి. అన్ని గ్రామాలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పర్యవేక్షణలోనే పనులు చేపడుతుండగా, కొన్ని చోట్ల పనుల నాణ్యతపై ఫిర్యాదుల అందే అవకాశాలు ఉన్నాయి. ఆయా రోడ్ల నాణ్యతను పరిశీలించి, నిర్ధారించుకున్నాకే బిల్లులు చెల్లించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు మరోసారి పర్యవేక్షించి బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, సదర్ కాంట్రాక్టర్ పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని వేచి చూడాల్సిందే.

# ఇందిరమ్మ కమిటీల అధికారులతో పోచారం అధ్యక్షతన సదస్సు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 07.** పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ,బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో , బాన్సువాడ నియోజకవర్గం లోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు. సమావేశంలో పోచారం మాట్లాడుతూ... సొంత ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఇంటిని మహిళల పేరు మీదే మంజూరు చేస్తారు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక లో ఎటువంటి రాజకీయలకు జోక్యం లేకుండా చూడాలి జాబితాలో పేరు లేని వారు నిరాశ చెందవద్దు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల రెండవ విడత ఎంపిక జరుగుతుంది, ఇది నిరంతర ప్రక్రియ. ప్రతి గ్రామంలో అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందరూ కూర్చొని నిర్ణయించాలి అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఒకటికి రెండు సార్లు పరిశీలించిన తరువాత ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక జరగాలని పేర్కొన్నారు గ్రామ, వార్డుసభల్లో ఆమోదం పొందిన తరవాతే లబ్ధిదారులను కలెక్టర్ ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల జాబితాను జిల్లా కలెక్టర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిని సంప్రదించి ఇంటిని మంజూరు చేస్తారు. 400 చదరపు అడుగుల్లో ఇంటి నిర్మాణం చేపట్టాలి. కిచెన్, బాత్రూం ప్రత్యేకంగా ఉండాలి. ఆర్ సీసీ రూఫ్‌తో ఇంటిని నిర్మించాల్సి ఉంటుంది మన బాన్సువాడ నియోజకవర్గం మొత్తానికి గాను 3514 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి.



# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు





**నాగిరెడ్డిపేట్, మే7(ప్రజాజ్యోతి)** ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు బుధవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాతకు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో 90 శాతం పైగా మార్కులు వచ్చిన విద్యార్థులను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సతీష్గుప్తా, ప్రధాన కార్యదర్శి దిగంబర్ గుప్తా, కోశాధికారి బాల్ నాగయ్య గుప్తా ఆర్యవైశ్య మండల కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పాస్‌పోర్టు విచారణలో నిర్లక్ష్యం

### హెడ్ కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 7** గత ఏడాది పాస్‌పోర్టు విచారణలో తీవ్ర నిర్లక్ష్యం వహించినందుకు హెడ్ కానిస్టేబుల్ పి. కృష్ణ, హెచ్‌సి ను ఇంచార్జ్ డిఐజి సన్ ప్రీత్ సింగ్, సస్పెండ్ చేయడం జరిగిందనీ జిల్లా ఎస్పీ యొక్క ప్రకటన తెలిపారు. పి. కృష్ణ హెడ్ కానిస్టేబుల్ గత ఏడాది కామారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో, టేకుల రాజయ్య పాస్‌పోర్టు దరఖాస్తు పై విచారణ చేయువిషయములో తీవ్ర నిరక్షంగా వ్యవహరించారన్నారు. కనీస ప్రాథమిక పరిశీలన లేకుండానే క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. సమగ్ర విచారణ చేయలేకపోవడం వలన రాజయ్యకు అంతకు ముందే రాజు పేరుపై ఉన్న పాస్‌పోర్టు గురించి తెలుసుకోలేకపోయారు. తదుపరి రాజయ్య పై ఆర్.జి.ఐ ఎయిర్ పోర్ట్ పోలీసు స్టేషన్ లో కేసు కూడా నమోదు కావడం జరిగింది. ఈ విషయములో తన దృష్టికి వచ్చి పరిశీలించిన అనంతరం ఈ విషయాన్ని ఇంచార్జ్ డిఐజి కి నివేదిక పంపించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించిన ఇంచార్జ్ డి ఐ జి , బాధ్యతారాహిత్యానికి బాధ్యుడైన హెడ్ కానిస్టేబుల్ పి. కృష్ణను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ డిఐజి సన్ ప్రీత్ సింగ్, మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించినవారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే దిశగా పోలీసు శాఖ సమర్థంగా పనిచేస్తుందని, బాధ్యత లేకుండా ప్రవర్తించే పోలీసు అదికారులు, సిబ్బంది పై నిరంతరం నిఘా ఉంటుందని ఇంచార్జ్ డి ఐ జి స్పష్టం చేశారు.




## రాజంపేట మండల సమాఖ్య పరిధిలో 22 గ్రామ సంఘాల బహిర్గత ఆడిట్ పూర్తి

**రాజంపేట మే 7 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల సమాఖ్య పరిధిలోని బుధవారం 22 గ్రామ సంఘాలు మరియు ఒక మండల సమాఖ్య 2024%-%25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బహిర్గత ఆడిట్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ ఆడిట్‌ను ఇప్పకాయల రమేష్ అసోసియేట్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సంఘాలు మరియు మండల సమాఖ్యకు చెందిన ఖాతాల పుస్తకాలను సన్నిదిగా పరిశీలించిన ఆడిటర్లు, లెక్కల నిర్వహణ పద్ధతులు సరిగానే ఉన్నాయని అభిప్రాయపడుతూ ఆడిట్ ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు, గ్రామ స్థాయి కార్యకర్తలు, స్వయం సహాయ సమూహాల నిర్వాహకులు, సిసిలు మరియు అకౌంటెంట్లు పాల్గొన్నారు.




## శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ మే 7.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ పిలుపుమేరకు ముఖ్య అతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బుధవారం పాల్గొని పూజలు నిర్వహించారు ఆలయంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరాల మధ్య పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులతో పాటు ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.



## గ్రామంలో నీటి ఎద్దడిని పరిష్కరించాలి

### మాజీ జెడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు

**రామారెడ్డి ప్రజా జ్యోతి (మే 07)** సదాశివనగర్ మండలం బొంపల్లి గ్రామంలో పదో వార్డులో నీటి సమస్యను మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సెక్రెటరీ సమక్షంలో సమస్యను పరిష్కరించారు. గత 15 రోజులుగా 10వ వార్డులో తీవ్ర నీటి సమస్యలు రావడంతో ,ఆ కాలనీవాసులు గ్రామపంచాయతీ కార్యదర్శి సునంద పై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో పంచాయతీ కార్యదర్శి ఆ కాలనీ వాసులు ప్రైవేట్ బోరు యజమానితో మాట్లాడాలని మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించి బుధవారం పంచాయతీ కార్యాలయంలో ప్రవేట్ యజమాని మనోహర్ బాబా ను పిలిచి,నెల రోజులపాటు నీళ్లు ఇవ్వాలని సూచించారు. ఇకనుండి బోరు మోటారు గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్నన్ని రోజులు తమ బాధ్యత అని సెక్రెటరీ అన్నారు. తద్వారా సమస్య పరిష్కారం కొరకు ప్రజలకు నీళ్లు అందివ్వాలని ఇవ్వాలని కోరారు. దీంతో సమస్య కొలిక్కి వచ్చినట్లు తెలిపారు. వెంటనే పంచాయతీ సిబ్బందికి పైపులు అమర్చి పదో వార్డు కు నీళ్లు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి సిబ్బందికి సూచించడం జరిగింది. ఏది ఏమైనా సమస్యపరిష్కరించినందుకు మాజీ జెడ్పిటిసి కి కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు గడీల దత్తు రావు,బి నాయకులు దానే రాజయ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## దేశ వనరుల దోపిడీకి వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

### పిడిఎస్యూ-పి వై ఎల్-ఐ ఎఫ్ టీ యూ

**ప్రజాజ్యోతి న్యూస్** దేశంలో ఉన్న వనరుల దోపిడీకి వ్యతిరేకంగా కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్,పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వనమాల సత్యం లు పిలుపునిచ్చారు. కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి సందర్భంగా పి డి ఎస్ యూ, పి వై ఎల్ ,ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో మార్కండేయ మందిర్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా , ఆదివాసుల హక్కుల కోసం వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడినటువంటి గొప్ప వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. నేడు దేశంలో కార్పొరేట్ పెట్టుబడిదారులకు దేశ వనరులను ఖనిజ సంపదను అప్పగించడానికి ఆపరేషన్ కాగర్ పేరుతో ఆదివాసి బిడ్డలను చంపుతున్నారని, ఆపరేషన్ కాగర్ వెంటనే నిలిపివేయాలని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్య వైద్య వ్యతిరేక విధానాలపై , ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శివకుమార్, రమేష్,మనోజ్, నిఖిల్,భాస్కర్,మల్లికార్జున్, రాజు,ముక్తశ్రీ, శంకర్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 7** కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లిలో బుధవారం వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ఆరాధన మహోత్సవాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉదయం స్వామి, అమ్మవారి కళ్యాణం, ఆరాధన మహోత్సవాలు సాయంత్రం వరకు కొనసాగినట్లు తెలిపారు. భక్తులు కళ్యాణంలో పాల్గొన్నారు.





# అర్ధరాత్రి గాలివాన బీభత్సం

**నాగిరెడ్డి పేట్,మే7( ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలం లో మంగళవారం అర్ధరాత్రి గాలి వాన బిచ్చం సృష్టించింది. మండలంలో దాదాపు గంట పాటు గాలివాన వణికించింది. ఈదురు గాలులకు పలు చెట్లు నెలకొరిగాయి. పోచారం గ్రామంలో జాతీయ రహదారి విస్తరణ పనులలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టి దాన్ని అసంపూర్తిగా వదిలేయడంతో డ్రైనేజీ ప్రక్కన గల పాఠశాల ప్రహరీగూడకు మట్టిని విస్తారించడంతో వర్షపు వరద నీరు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో నీటి రాపిడి జరిగి ప్రహరీ కూడా కూలిందని గ్రామస్తులు తెలిపారు. తాండూర్ గ్రామంలోని గాలివాన బీబత్సంకు చెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడగ,దాదాపు నాలుగు విద్యుత్ స్తంభాల నుంచి తీగలు తెగి రోడ్డుపై పడ్డాయని అలాగే ఒక విద్యుత్ స్తంభం నెలకొరిగింది.ఈ ఇనుప విద్యుత్ స్తంభం తుప్పు వచ్చి విరుగుటకు సిద్ధంగా ఉందని స్థానికులు పలుమార్లు హెచ్చరించిన విద్యుత్ శాఖ సిబ్బంది పట్టించుకోలేదని,రాత్రి స్థంభం కూలడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.

# బాలుడిని విక్రయించిన కేసులో ఐదుగురిపై కేసు

**నాగిరెడ్డిపేట్(లింగంపేట్)మే 7(ప్రజాజ్యోతి):** ఐదేళ్ల బాలుడిని రూ.లక్షకు విక్రయించిన కేసులో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ప్రొబేషనరి ఎస్సై రాఘవేంద్ర తెలిపారు.జిల్లా కేంద్రానికి చెందిన బూస లావణ్యకు గత ఐదేళ్ల క్రితం నర్సింలు అనే వ్యక్తితో వివాహం కాగా వారికి బాబు, పాప పుట్టారు. కొద్దిరోజుల క్రితం నర్సింలు మృతిచెందగా లావణ్య కొంత కాలం నర్సుగా తర్వాత జిల్లాకేంద్రంలోని ఓ బట్టల దుకాణంలో పనిచేసింది.అదే బట్టల దుకాణంలో పనిచేసే లింగంపేట మండలం పర్మల్ల గ్రామానికి చెందిన చాకలి సాయిలుతో లావణ్యకు పరిచయం ఏర్పడింది. అప్పటికే సాయిలు భార్య గొడవపడి ఇంట్లోనుంచి వెళ్లిపోగా ఒంటరిగా ఉన్న సాయిలు లావణ్యతో వివాహేతర సంబంధం కొనసాగించాడు. కొంతకాలానికి వారిద్దరు వివాహం చేసుకున్నారు.లావణ్యకు మొదటి భర్త నర్సింలుతో పుట్టిన బాలుడిని విక్రయిస్తే డబ్బులు వస్తాయని, దానితో ఆటోకొని జీవనం సాగిద్దామని లావణ్యకు చెప్పాడు. దీంతో లావణ్య కన్న కొడుకును అమ్మేందుకు సిద్ధపడింది.లావణ్య, సాయిలు ఇద్దరు కలిసి లావణ్య తన ఐదేళ్ల కుమారుడిని జనవరి 12న పర్మల్ల గ్రామానికి చెందిన నసీమాకు రూ.50వేలకు విక్రయించారు.బాబును కొనుగోలు చేసిన నసీమా ఆ బాబును కౌడిపల్లి మండలం రాజిపేటలోని తన సోదరి షాహీదాకు రూ.50వేలకు విక్రాయించిందని అలాగే షాహీదా తిరిగి బాబును రూ. లక్షకు కుంచల శేఖర్ కు విక్రయించినట్లు ఎస్సై తెలిపారు.బాబును విక్రయించన కొంతకాలానికి సాయిలు మొదటి భార్య తిరిగిరావడంతో లావణ్య కు సాయిలుకు గొడవ జరిగింది. దీంతో విక్రయించిన తన కుమారున్ని తీసుకురావాలని సాయిలుతో లావణ్య గొడవపడి విషయం చైల్డ్ వెల్ఫ ర్ అధికారులకు తెలియగా వారు బాబును విక్రయించిన ఐదుగురిపై ఫిర్యాదు చేయగా పోలీసులు బాబును తీసుకువచ్చి చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పగించారు. ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యాలపై సర్వే చేసి

# అరెస్ట్ చేయాలని కలెక్టర్ వినతి పత్రం అందజేత

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 7.** బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి, కాటన్ సెర్చ్ నిర్వహించి అరెస్ట్ చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం బుధవారం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ. ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి అనంతరం జరిగిన పరిణామాల్లో భాగంగా పాకిస్థాన్ వారిని దేశం నుండి వెళ్ళిపోవాలని కేంద్ర ఆదేశించడం జరిగింది. ఆ యొక్క ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని, అదే విధంగా జిల్లాలో అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశ్ వారిని, రోహింగ్యాలను గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి, కాటన్ సెర్చ్ నిర్వహించి అరెస్ట్ చేయాలని బీజేపీ కామారెడ్డి జిల్లా శాఖ తరుపున కలెక్టర్ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు, మైనార్టీ మోర్చా



అధ్యక్షుడు నేహాల్, నాయకులు నరేందర్, వెంకట్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయలి

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 7:** కామారెడ్డి బిజెపి రైతు కార్మికుల వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రూటరీ క్లబ్ లో సిఐటియు తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భారతదేశంలో ఉన్న ఈ దేశ ప్రజల ఆస్తులు అయినటువంటి రైల్వే, ఎల్ఐసి, ఓడరేవులు, విమానయాన సంస్థలు, రక్షణ రంగం మొత్తం 52 సంస్థలను ఇప్పటికే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని నడిపిస్తున్న మోడీ ప్రైవేట్ పరం చేశాడు అని విమర్శించారు. వీటన్నిటికంటే ప్రమాదకరమైనటువంటి భారతదేశంలో ఉన్న రైతులు, కార్మికులు, మెజార్టీ ప్రజలుగాఉన్న వీరికి వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చాడని, ఈ లేబర్ కోడుల ద్వారా ఈ దేశంలో ఉన్న రైతులు, కార్మికులకు హక్కులు అడిగే హక్కును, స్వతంత్రన్నీ కోల్పోతారని, కార్మికుల హక్కుల కొరకు రైతులకు సంబంధించిన గిట్టుబాటు ధరల కోసం గాని కనీసం రోడ్డెక్కి ప్రశ్నించే పరిస్థితి ఉండదు అన్నారు. ఈ విధానాల వల్ల ప్రజాస్వామ్యం అత్యంత ప్రమాదకరంలో ఉందని ఒక్క మాటలో చెప్పాలంటే బిజెపి, ఆర్ ఎస్ స్ రాజరిక పాలన, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారత రాజ్యాంగం పట్ల విశ్వాసం లేదని అందుకే ఈ దేశ సంపదను ఈ దేశ ప్రజలకు సంబంధం లేకుండా పెట్టుబడుదారులకు కట్టబెట్టడానికి లేబర్ కోడులను అమలు చేస్తున్నాడు అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సీఐటీయూ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను రైతులు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం పిలుపునిచ్చారు. ఈ లేబర్ కోడుల ద్వారా ఈ దేశంలో రైతుబండించిన టమాటాను ఈ దేశ ప్రజలే కొనే పరిస్థితి ఉండదన్నారు. కార్మికులు కూలి చేసి కూలి ఇవ్వు అని అడిగే పరిస్థితి ఉండదని ఇంతటి ప్రమాదకరమైన చట్టాలను వ్యతిరేకిస్తూ ఈ సమ్మెను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపల్ యూనియన్ రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ మోడీకి ఈ దేశ రైతులు కార్మికుల పట్ల ప్రేమ లేదని కులం పేరా మతం పేరా దేశ ప్రజలను విచ్ఛిన్నం చేసే కుట్ర తప్ప వేరే ఆలోచన లేదని విమర్శించారు.సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతీరామ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు లు మాట్లాడుతూ ఈ దేశ ప్రజలకు నష్టం కలిగించే లేబర్ కోడులను వ్యతిరేకిస్తూ జరిగే ఈ సమ్మెను కామారెడ్డి జిల్లా కేంద్రంలో 2000 మందితో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వివిధ రకాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లె దవాఖానను సందర్శించిన మండల వైద్యాధికారి

**రాజంపేట మే 7 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం మండల వైద్యాధికారి డా. విజయమహాలక్ష్మి సందర్శించారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్ ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. కాయకల్ప గుర్తింపు పొందడానికి అవసరమైన ప్రమాణాలను దవాఖాన పాటించాలనీ, అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. రికార్డులు పరిశీలించిన ఆమె, ఎప్పటికప్పుడు వైద్య సేవల వివరాలను నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంజూర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధికి విరాళం

**మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 7.** మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం పలంచ నర్సింగరావు శైలజ సికింద్రాబాద్ వాస్తవ్యులు దేవాలయం యొక్క అభివృద్ధి కార్యక్రమానికి 25000/-రూపాయలను విరాళంగా అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీ శనిగరం కమలాకర్ రెడ్డి, వారిని శాలువాతో సత్కరించడం జరిగింది. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లక్ష్మి రాజ్యం, ఈవో శ్రీధర్ రావు, పాల్గొన్నారు.





## వేసవి క్రీడా శిక్షణ శిబిరం
## మే 1 నుండి జూన్ 6 వరకు

### కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
### డ్రెస్ కోడ్ దాత తాటి కంచరి శ్రీనివాస్

**రామారెడ్డి, ప్రజా జ్యోతి (మే 7)** రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ (ఎస్ ఏ టీజీ) హైదరాబాద్ మరియు కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ కామారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం -2025 సంవత్సరముకు గాను మే 1 నుండి జూన్ 6 వరకు రామారెడ్డి లో జరిగే ఫూట్ బాల్ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న ఫూట్ బాల్ క్రీడాకారులు మరియు క్రీడాకారిణి లకు క్రీడా దుస్తులు స్పాన్సర్ చేసిన కంచరి తాటి శ్రీనివాస్ వారికి ప్రత్యేక అభినందనలు. విద్యార్థుల తరపున తెలిపారు. క్యాంప్ శిక్షకులు కోచ్ బాల్ రాజు ఆధ్వర్యంలో టీం పాల్గొనను ఉన్నట్టు తెలిపారు.



## టార్పలిన్‌లను కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాంన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 7.**అధికారులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని, అకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా టార్ఫాలిన్ లను కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పౌరసరఫరాలు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మార్కెటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాలు, సహకార, గ్రామీణాభివృద్ధి, ఆర్డీఓ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో గత ఏడాది కన్నా ఇప్పటివరకు 134% ఎక్కువగా కొనుగోళ్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 446 కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు 35161 రైతుల నుండి 257449.704 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో దొడ్డు రకం ధాన్యం 107343.600 మెట్రిక్ టన్నులు, సన్నరకం 150106.104 మెట్రిక్ టన్నులు కొనుగోలు వేయడం జరిగిందని వివరించారు. ఇప్పటివరకు 597.28 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగిందని, 9410 మంది రైతుల వద్ద నుండి 86331.520 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నకు 43.17 కోట్ల బోనస్ చెల్లించడం జరిగిందని తెలిపారు. ఆకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా ఉండేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్ఫాలిన్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. జిల్లాలో అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యమును త్వరగా కొనుగోలు చేసి ఎక్కువ కాంటా లు, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటుచేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డీఓ వీణ, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు బనాయిస్తే భయపడేది లేదు

### మాజీ జడ్పిటిసి సభ్యులు ద్రోణవల్లి సతీష్



**బీర్కూర్ ( ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ మే 07** అధికారం మత్తులో ఒక వర్గం అక్రమ కేసులు బనాయిస్తూ భయాందోళనకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నారని, కేసులు పెడితే భయపడేది లేదని బీర్కూర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు ద్రోణవల్లి సతీష్ అన్నారు. బీర్కూరు మండలం బైరాపూర్ గ్రామంలోని విటలేశ్వరుని ఆలయ హుండీ లెక్కింపు విషయంలో విషయంలో ఇరు వర్గాల మధ్య ఇటీవల ఘర్షణ చోటుచేసుకుందన్నారు. హుండీ లెక్కింపు గురించి గ్రామంలో చాటింపు వేయించామన్నారు. లెక్కింపు రోజు మా పై దౌర్జన్యం చేసిన వ్యక్తులే తిరిగి మాపై కేసులు పెట్టారన్నారు.పోలీసులు తనతో పాటు తన వర్గానికి చెందిన 13 మందిపై కేసులు పెట్టారని సతీష్ మండిపడ్డారు. బుధవారం విటలేశ్వరుని ఆలయ సమీపంలోపాత్రికేయులు సమావేశంఏర్పాటుచేసిఆయనమాట్లాడారు. అధికార ముసుగులో హైదరాబాద్ నుండి ఒక వ్యక్తి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో అటవీ పాలన, రౌడీ రాజ్యం కొనసాగుతుందన్నారు. ఆలయం కట్టడానికి ఆ రోజుల్లో కాంగ్రెస్ నాయకుడు మాల్యాద్రి రెడ్డి ఐదు లక్షలు విరాళం ఇచ్చారన్నారు. ఆయన విరాళం తీసుకుంటే ఓట్లు చీలిపోతాయని భయంతో దౌర్జన్యం చేస్తున్న ఈ నాయకులు డబ్బులు వాపస్ ఇవ్వాలని ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు విరాళం తిరిగి ఇవ్వడానికి అంగీకరించకపోవడంతో సొంత డబ్బులు రెండు లక్షల 50 వేలు తిరిగి మాలాద్రి రెడ్డికి పంపించాను అన్నారు. తల్లిదండ్రుల పేరు మీద ఆలయంలో వాటర్ ప్లాంట్ఏర్పాటుచేసామన్నారు. దాని ద్వారా వచ్చే డబ్బులను ఆలయంకుసంబంధించినఖాతాలో జమ చేస్తున్నామన్నారు. పర్వదినాల్లో ఆలయంలో నిర్వహించేఅన్నదానకార్యక్రమంలో ముందుంటున్నానుఅన్నారు. గుడి బాధ్యతలుచేపట్టిన తర్వాత రికార్డులుపక్కాగానిర్వహిస్తున్నానని, ఒక్క రూపాయి తేడా వచ్చిన పది వేలు ఇస్తానని సవాల్ విసిరారు. రూపాయి ఆశించకుండా రాజకీయం చేస్తున్నానని, గ్రామం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని ప్రాంత ప్రజలు తన వెంటే ఉన్నారన్నారు.

## రాష్ట్రంలో 7వ ర్యాంకు బోర్లం మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే07.** బుధవారం బోర్లం మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ఐదవ తరగతి మైనారిటీ విద్యార్థుల అడ్మిషన్ కోసం లక్కీ డ్రా జరిగింది పేరెంట్స్%=ాజ% కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో %ాజ,దీజ,ా,ాజ% నాన్ మైనారిటీ క్యాటగిరిలో విద్యార్థులు ఎంపిక కాబడ్డారు అలాగే మైనార్టీలో ఐదవ తరగతిలో మరియు ఇంటర్మీడియట్ %వీాజ,దీఅాజ% విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపాల్ %ూ%.ధనలక్ష్మి తెలిపారు. బుధవారం కామారెడ్డి కలెక్టరేట్ %ు.+.వీ.=.ా% బోర్లం జూనియర్ కళాశాలలోని విద్యార్థులు హుర తైరీన్ 4వ ర్యాంక్ 1%ర్ దీఅాజ% 435/470 మార్కులు సాధించింది 1%ర్ వీాజ +%.సాత్విక 461/470 మార్కులు సాధించింది అలాగే స్టేట్ లో 7వ ర్యాంకు సాధించడంతో ఈరోజు కామారెడ్డి జిల్లా కలెక్టర్ అతీష్ సాంగ్వాన్ విద్యార్థులను ప్రిన్సిపాల్ %ూ%. ధనలక్ష్మి %=ాజ% కిరణ్ గౌడ్ దయానంద్ లను అభినందించి సన్మానించారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

**రామారెడ్డి, ప్రజా జ్యోతి (మే 7)** రామారెడ్డి మండల కేంద్రంలో బుధవారం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదినం సందర్భంగా రామారెడ్డి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజలు, సత్యనారాయణ పూజ, వాసవి కన్యకా పరమేశ్వరి కి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదానం, సాయంకాలం భారీగా ఉత్సవ విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాజకీయ విభాగం ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు పరిగెల శ్రీనివాస్, రామారెడ్డి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీకోటి మురళి, కార్యదర్శి పాత రమేష్, కోశాధికారి కేదార్, గౌరవాధ్యక్షులు కర్ణాకర్, కొమ్మ శంకర్, పడిగల బాలచంద్రం, ఆకులు ఉమాపతి, శ్రీధర్, అశోక్, కొమ్మ సత్యం, పైడి వెంకటి, భారీగా మహిళలు పాల్గొనడం జరిగినది.



## ఘనంగా వాసవి మాత జన్మోత్సవ వేడుకలు

**బిర్కూర్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 07** ఆర్యవైశ్య కుల దైవం వాసవి కన్యాకాపరమేశ్వరి జన్మోత్సవ వేడుకలు బుధవారం రోజు బీర్కూరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ భవనంలో వాసవి మాత చిత్ర పటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసారు. మంగళహారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కర్ణాకంటి ప్రవీణ్ గుప్తా, కార్యదర్శి రంజిత్, కోశాధికారి ప్రవీణ్, సభ్యులు కందుకుర్తి సంతోష్, సాయినాథ్, నాగరాజు, నర్సింలు, మహాజన్ సంతోష్, గోపినాథ్, రేణికుంటి రమేష్, దారం గంగాధర్, వీరేశం, రాకేష్, సంగమేశ్వర్ సభ్యులు పాల్గొన్నారు.